


# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం








సంపుటి : 3 | సంచిక : 335 | ఆగస్టు 3 సోమవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


## రాజకీయాల్లోకి 'కాక్రోచ్ జనతా పార్టీ'? ఆగస్టు 5న కీలక నిర్ణయం

ఆన్‌లైన్ వేదికగా యువతను సమీకరించి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఇప్పుడు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. రాజకీయాల్లోకి ప్రవేశించాలా, లేక ఉద్యమ సంస్థగానే కొనసాగాలా అనే అంశంపై ఆగస్టు 5న తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపకుడు, జెన్-జీ

(మిగతా 3వ పేజీలో..)



# ఉజ్జయిని బోనాల జాతరలో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్ట్ 02మన దునియా**

ఉజ్జయిని బోనాల జాతరలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర వైభవంగా సాగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు సీఎంకు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వం తరపున బంగారు బోనం, పట్టు వస్త్రాలు సమర్పించారు. పలువురు ప్రముఖులు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.బోనాలు సమర్పించేందుకు వచ్చిన భక్తులతో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో సందడి నెలకొంది. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో దేవస్థానం అధికారులు సాధారణ భక్తుల కోసం 3 క్యూ లైన్లు, బోనాల సమర్పించేందుకు వచ్చిన భక్తుల కోసం రెండు క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ బందోబస్తుతోపాటు ఎక్కడికక్కడ సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా వాటర్ క్యాంప్స్ ఏర్పాటు చేశారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్స్, అంబులెన్స్‌లు ఏర్పాటు చేశారు.

## డ్రగ్స్ రహిత యువతే వికసిత్ భారత్‌కు నిజమైన శక్తి : ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్'ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. డ్రగ్స్ రహిత యువతే వికసిత్ భారత్‌కు నిజమైన శక్తి అని ఆయన పేర్కొన్నారు. రాబోయే 100 వారాల పాటు ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 10

## అధికారం కోసం కాదు... ప్రజల హక్కుల కోసం సీపీఐ పోరాటం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబాశివరావు

**హైదరాబాద్, ఆగస్ట్ 02 మన దునియా:**

సిపిఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కౌన్సిల్ సమావేశం నేడు సిపిఐ రాష్ట్ర కార్యాలయం మక్దుం భవన్ లో సత్యప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాజకీయాల ప్రధాన లక్ష్యమని, అధికారాన్ని సాధించడం కోసం కాదని , ప్రజల హక్కులను కాపాడేందుకు నిరంతరం పోరాడటమే కమ్యూనిస్టు ఉద్యమ ధ్యేయమని సీపీఐ కూనంనేని సాంబశివరావు

(మిగతా 3వ పేజీలో..)



## బీఆర్ఎస్ నుండి టీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

4




## 'తెలంగాణను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తున్నాం' : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- **2047 నాటికి 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థే తెలంగాణ లక్ష్యం**
- **పదేళ్ల బీఆర్ఎస్ విధ్వంసాన్ని తుడిచిపెట్టి.. ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాం**
- **ప్రతి నెల 1వ తేదీనే ఉద్యోగుల వేతనాలు.. రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా**
- **27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం 'బ్రేక్‌ఫాస్ట్'.. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం**
- **అమెరికాలో ఐఓసీ సమావేశంలో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, ఆగస్ట్ 02మన దునియా**

తెలంగాణలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని రెండు కళ్లుగా ముందుకు తీసుకెళ్తోందని, రాష్ట్ర రూపురేఖలను మారుస్తూ ప్రపంచ స్థాయి పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దుతు న్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అమెరికా పర్యటనలో భాగంగా జరిగిన ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఓసీ) ప్రతినిధుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న



విప్లవాత్మక అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలను విదేశీ ప్రతినిధులు, ఎన్ఆర్ఐలకు ఆయన వివరించారు.

**3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థే లక్ష్యం.. 'భారత్ ఫ్యూచర్ సిటీ'**

తెలంగాణను 2047 నాటికి వి3 ట్రిలియన్ డాలర్ల రాబోయే ఐదేళ్లలో

(మిగతా 3వ పేజీలో..)

## లష్కర్ బోనాలు ప్రారంభం.. పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, ఆగస్ట్ 02 మన దునియా :**

సికింద్రాబాద్‌లో ప్రసిద్ధి చెందిన లష్కర్ బోనాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పించేందుకు ఇవాళ తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయ

(మిగతా 3వ పేజీలో..)



## ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న నగర సీపీ సజ్జనర్

- **బోనాల ఉత్సవాల్లో తొలిసారిగా ఏఐ సాంకేతికతతో క్రౌడ్ మేనేజ్‌మెంట్**

**హైదరాబాద్, ఆగస్ట్ 02 మన దునియా :**

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ఆదివారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయన, అమ్మవారికి పట్టువస్త్రాలు, బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం

(మిగతా 3వ పేజీలో..)



# తెలంగాణ పర్యాటక ప్రమోషన్ లో ఎన్ఆర్ఐ భాగస్వాములు కావాలి : మంత్రి జూపల్లి

**తెలంగాణ పర్యాటక ప్రాంతాలను దత్తత తీసుకోవాలని ఆటా, ఎన్ఆర్ఐలకు పిలుపు**

**హైదరాబాద్‌లో రూ.10 కోట్లతో ఎన్ఆర్ఐ భవన్‌కు కృషి చేస్తా**

**సామాజిక రుగ్మతల నిర్మూలనకు త్వరలోనే 'ప్రభాత భేరికి శ్రీకారం**

**తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణలో ఆటా సేవలు అభినందనీయం**

**19 వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) మహాసభల్లో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్, ఆగస్టు 02 మన దునియా :**

తెలంగాణ పర్యాటక ప్రమోషన్ లో ఎన్ఆర్ఐ భాగస్వాములు కావాలని, అమెరికాలోని మీ మిత్రులు, విదేశీ సహోద్యోగులకు తెలంగాణ పర్యాటక వైభవాన్ని పరిచయం చేసి, సెలవుల్లో వారిని తెలంగాణకు తీసుకువచ్చి రాష్ట్ర పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలి అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. అమెరికాలోని బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరుగుతున్న 19వ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (ఆటా) మహాసభల్లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

(మిగతా 3వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## డ్రగ్స్ రహిత యువతే వికసిత్ భారత్‌కు నిజమైన శక్తి : ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

వేలకుపైగా కేంద్రాల్లో కోటి మందికి పైగా యువత డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. మత్తు పదార్థాల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలని ప్రధాని పిలుపునిచ్చారు.

## లష్కర్ బోనాలు ప్రారంభం.. పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు అమ్మవారికి తొలి బోనం, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు పటిష్ఠమైన ఏర్పాట్లు చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాధారణ భక్తుల కోసం మూడు, బోనాలు సమర్పించే మహిళల కోసం రెండు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. వీఐపీల కోసం మరో క్యూలైన్ సిద్ధం చేశారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక కేంద్రాలను కేటాయించగా, సుమారు 1500 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్త్ నిర్వహిస్తున్నారు. లష్కర్ బోనాల జాతర నేపథ్యంలో సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ నెల 4వ తేదీ ఉదయం వరకు ఆలయం చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తెలిపారు. జాతర ముగిసే వరకు పొగాకుబజార్, సుభాష్ రోడ్, జనరల్ బజార్ నుంచి మహంకాళి ఆలయానికి వెళ్లే దారులను మూసివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కర్బాలా క్రాస్‌రోడ్స్ వద్ద వాహనాలను రాణిగంజ్ వైపు మళ్లిస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు రాణిగంజ్ క్రాస్‌రోడ్స్ నుంచి మినిస్టర్ రోడ్డు, గోపాలపురం లైన్ మీదుగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## అధికారం కోసం కాదు... ప్రజల హక్కుల కోసం సీపీఐ పోరాటం: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబాశివరావు

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం, విద్యా--వైద్య రంగాల ప్రైవేటీకరణ, కార్మిక--రైతు వ్యతిరేక విధానాల కారణంగా సామాన్య ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల తరఫున నిరంతరం పోరాడుతూ,వారి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు.ఈ నెల ఆగస్టు 6 నుండి 14 వరకు పార్టీ నిర్వహించే ప్రచార యాత్రలను అన్ని నియోజకవర్గం లో బలమైన డివిజన్లలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేయడం సీపీఐ సంప్రదాయమని తెలిపారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలంటే ప్రజా ఉద్యమాలే అసలైన మార్గమని, అదే కమ్యూనిస్టు రాజకీయాల మూల సూత్రమని పేర్కొన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికలు ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజాప్రతినిధులను ఎన్నుకునే కీలక అవకాశమని కూనంనేని అన్నారు. ప్రజల మధ్య నిరంతరం పనిచేసిన, సేవా దృక్పథం కలిగిన సీపీఐ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఎన్నికల బరిలోకి దిగాలని ఆయన పిలుపునిచ్చారు. కాలనీలు, బస్తీలు, శ్రామికవాడలు, పేద ప్రజల సమస్యలను తమ ఎన్నికల ఎజెండాగా తీసుకుని ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలని సూచించారు. అదే విధంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్. బోస్ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థుల విజయంతో ప్రజల గొంతుక స్థానిక సంస్థల్లో బలపడుతుందని, అవినీతి, అక్రమాలు, ప్రజా వ్యతిరేక పాలనకు అడ్డుకట్ట వేయవచ్చని ఆయన అన్నారు. ప్రజలతో మమేకమై పనిచేసే కమ్యూనిస్టు నాయకత్వాన్ని గెలిపించి స్థానిక పాలనలో పారదర్శకత, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి,దర్మేంద్ర,స్వామి,లక్ష్మణ్,రచ్చ కిషన్,హరినాథ్ రావ్,నర్సింహా సత్యప్రసాద్, శ్రీనివాస్, హైమావతి, రవిచంద్ర, ప్రమీల, వెంకటాచారి, వెంకటరెడ్డి, అన్వార్, నరేంద్ర ప్రసాద్, యాదగిరి, నాగరాజు, మాధవి, లత, బాపిరాజు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లోకి 'కాక్రోచ్ జనతా పార్టీ'? ఆగస్టు 5న కీలక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

ఐకాన్‌గా గుర్తింపు పొందిన అభిజీత్ దీప్కే తన నివాసంలో కోర్ కమిటీ సభ్యులతో సమావేశం కానున్నారని విశ్వసనీయ వర్గాలు ఆదివారం తెలిపాయి.వివిధ రాష్ట్రాల్లోని మద్దతుదారుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణను ఖరారు చేయనున్నారు. సమావేశం ముగిసిన తర్వాత అభిజీత్ దీప్కే మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తారని పార్టీకి చెందిన ఒక ప్రతినిధి తెలిపారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిర్వహించిన నిరసన విజయవంతం కావడం, దాని ఫలితంగా అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో ఈ ఉద్యమ సంస్థపై అంచనాలు భారీగా పెరిగాయి.అయితే, విద్యార్థులు, యువత సమస్యలపై స్పందించే 'రెస్పాన్స్ గ్రూప్'గానే సీజేపీని కొనసాగిస్తామని అభిజీత్ గతంలోనే స్పష్టం చేశారు. శాంతియుత, ప్రజాస్వామ్య పద్ధతులకే కట్టుబడి ఉంటామని, ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా మారబోమని, ఏ పార్టీలోనూ విలీనం కాబోమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 5న జరిగే సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. విద్యార్థుల సమస్యలపై ఉద్యమాలను నిలబెట్టుకోవడం, విద్యా రంగంలో మార్పులకు చోదకశక్తిగా కొనసాగడం సీజేపీ ముందున్న అసలైన సవాలు అని విశ్లేషకులు భావిస్తున్నారు. సీజేపీ ఉద్యమం వెనుక బాహ్య శక్తుల పాత్ర ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అసంతృప్తి లేనిచోట ఇలాంటి ఉద్యమాలు పుట్టవని, కేవలం ఉన్న సమస్యలను విస్తృతం చేయగలవని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సీజేపీ వేగంగా విస్తరించిన తీరు, సోషల్ మీడియాలో వారి ప్రచారం, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం వంటివి... గత రెండు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్న నిరసన ఉద్యమాల నమూనాను ప్రతిబింబిస్తున్నాయని పరిశీలకులు పేర్కొంటున్నారు.

# తెలంగాణ పర్యాటక ప్రమోషన్ లో ఎన్ఆర్ఐ భాగస్వాములు కావాలి : మంత్రి జూపల్లి

(మొదటి పేజీ తరువాయి)

ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉన్నత విద్య, ఉద్యోగాలు, వ్యాపారాల కోసం సప్త సముద్రాలు దాటి అమెరికాలో స్థిరపడిన తెలుగు ప్రజలు అక్కడి ఆర్థిక, సాంకేతిక పురోగతికి విశేషంగా దోహదపడుతున్నారని, అదే సమయంలో తెలుగు భాష, సాహిత్యం, కళలు, సంస్కృతి, సంప్రదాయాలను విదేశాల్లో సజీవంగా నిలబెట్టడంలో వారి పాత్ర మరింత గొప్పదని కొనియాడారు. 1990లో ఏర్పాటైన ఆటా అమెరికాలోని తెలుగు ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడమే కాకుండా, తెలుగు భాష, సాహిత్యం, కళలు, సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు అందించేందుకు చేస్తున్న సేవలు అభినంద నీయమన్నారు. పుట్టి పెరిగిన పల్లెల అభివృద్ధికి ప్రవాసులు అందిస్తున్న సహకారం, తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఎన్ఆర్ఐలు అందిస్తున్న తోడ్పాటు ప్రశంసనీయమని పేర్కొన్నారు.అమెరికా నుంచి తెలంగాణకు వచ్చే ప్రవాస భారతీయులకు అన్ని సేవలు ఒకే చోట అందుబాటులో ఉండేలా హైదరాబాద్‌లో రూ.10 కోట్ల వ్యయంతో ఎన్ఆర్ఐ భవన్ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ భవన్ ప్రవాస భారతీయులకు సమన్వయ కేంద్రంగా ఉపయోగ పడుతుందని తెలిపారు. తెలంగాణలో అపారమైన పర్యాటక సామర్థ్యం ఉందని, దానిని ప్రపంచానికి పరిచయం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలు, వారసత్వ కట్టడాలను ఆటా బృందాలు లేదా ఎన్ఆర్ఐ గ్రూపులు దత్తత తీసుకుని, వాటి అభివృద్ధి, పరిరక్షణ, పునరుద్ధరణకు చేయూత అందించాలని కోరారు. సమాజంలో జీవన విధానం ఆందోళనకరంగా మారుతోందని మంత్రి జూపల్లి అన్నారు. విద్య, వైద్యం పేరుతో ప్రజలు తమ తాహతుకు మించి కార్పొరేట్ సంస్థల్లో ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వం ప్రభుత్వ విద్యా, వైద్య రంగాలకు వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తూ కార్పొరేట్ స్థాయిలో సేవలు అందిస్తోందని చెప్పారు. ప్రజలు ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సామాజిక హోదా కోసం కొందరు పెళ్లిళ్లు, పేరంటాలు, ఇతర వేడుకలను ఆర్భాటంగా నిర్వహించి అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి సంపాదించిన ధనాన్ని పొదుపు చేసుకోవాలని హితవు పలికారు. యువత వ్యసనాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును కోల్పోతోందని ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి, ఇటువంటి సామాజిక రుగ్మతల నిర్మూలనకు ప్రజల్లో చైతన్యం కల్పించే లక్ష్యంతో 'ప్రభాత భేరి' కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ సామాజిక ఉద్యమంలో ప్రవాస భారతీయులు కూడా తమ వంతు సహకారం అందించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.

# 'తెలంగాణను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తున్నాం' : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

వి1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047'విజన్ ప్లాన్‌ను అమలు చేస్తోందని తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లకు తోడుగా నాలుగో మహానగరంగా ముచ్చర్ల ప్రాంతంలో కాలుష్య రహిత నెట్–జీరో (నెట్ – జీరో) ప్రమాణాలతో 'భారత్ ఫ్యూచర్ సిటీ' ని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని కోర్ అర్బన్ (క్యూర్), పెరి–అర్బన్ (ప్యూర్), రూరల్ అగ్రి (రేర్) అని మూడు ఆర్థిక మండలాలుగా వర్గీకరించి వేగంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. 'యంగ్ ఇండియా'తో విద్యా రంగంలో విప్లవం తీసుకువచ్చాం అన్నారు. యువతను అంతర్జాతీయ స్థాయి నిపుణులుగా మార్చి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని వెల్లడించారు. పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని నెలకొల్పామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామని తెలిపారు. టాటా గ్రూప్ భాగస్వామ్యంతో రూ. 2,100 కోట్లతో ప్రభుత్వ ఐటీఐలను హైటెక్ డిజిటల్ శిక్షణా కేంద్రాలుగా మారుస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే మోడల్‌గా 'తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభించామన్నారు. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట పౌష్టికాహార 'బ్రేక్‌ఫాస్ట్' పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం 'మధ్యాహ్న భోజన' సౌకర్యాన్ని విస్తరించామన్నారు. ఆక్రమణలపై 'హైడ్రా' ఉక్కుపాదం.. మూసీకి పూర్వవైభవం హైదరాబాద్ మహానగరంలో చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలకు చెక్ పెట్టేందుకు 'హైడ్రా' వ్యవస్థను తీసుకొచ్చామని, ప్రకృతి వనరులను కాపాడేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. లండన్ థేమ్స్ నది తరహాలో మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టు ద్వారా మూసీ నదిని శుద్ధి చేసి, పర్యాటక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని మొదలుపెట్టామని వెల్లడించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక విచ్ఛిన్నతకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన బీఆర్ఎస్ తీరు వల్ల గతంలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 15 నుంచి 25వ తేదీ వరకు జీతాలు రాని పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. ?తమ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కఠినమైన ఆర్థిక క్రమశిక్షణను పాటించి, విచ్ఛిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిందని తెలిపారు. ఇప్పుడు ప్రతి నెలా 1వ తేదీనే ఉద్యోగుల ఖాతాల్లో వేతనాలు జమ చేస్తున్నామని ప్రకటించారు. అంతేకాకుండా, దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు రూ. 1.20 కోట్ల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. ఆరు గ్యారెంటీలతో సుపరిపాలనఎన్నికల్లో ఇచ్చిన 'ఆరు గ్యారెంటీలను ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో వేగంగా అమలు చేస్తోందని, ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి నిర్ణయాలు సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపాయని వివరించారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయమే పునాదిగా సాగుతున్న తెలంగాణ పునర్నిర్మాణంలో విదేశాల్లో ఉన్న తెలుగు ఎన్ఆర్ఐలు, ఐఓసీ ప్రతినిధులు భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ఎన్ఆర్ఐలు భాగస్వాములు కావాలి రీజినల్ రింగ్ రోడ్డు వేగవంతం చేయడం, మెట్రో రైలు రెండో దశ విస్తరణతో పాటు అంతర్జాతీయ పెట్టుబడులను భారీగా రాబట్టడం వల్ల తెలంగాణ తలసరి ఆదాయం రూ. 4.18 లక్షలకు చేరిందని ఆయన వివరించారు. అమెరికాలోని తెలుగు ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు స్వరాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి రాకేష్ రెడ్డి, కాలే యాదయ్య, దొంతి మాధవరెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న నగర సీపీ సజ్జనర్

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నగర సీపీ సజ్జనర్ మీడియాతో మాట్లాడుతూ... భాగ్యనగరంలో ఆషాఢ బోనాల పండుగకు ఘనమైన చారిత్రక నేపథ్యం ఉందన్నారు. ప్రస్తుతం నగరవ్యాప్తంగా ఉత్సవాలు అత్యంత ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయని తెలిపారు.ఇప్పటికే గోల్కొండ, బల్కంపేట బోనాల జాతరలు ప్రశాంతంగా ముగియగా, ప్రస్తుతం శ్రీ ఉజ్జయిని మహంకాళి, లాల్‌దర్వాజా అమ్మవార్ల ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని వివరించారు. భక్తుల భద్రత, రక్షణే ధ్యేయంగా హైదరాబాద్ సిటీ పోలీస్ శాఖ పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. ఉజ్జయిని మహంకాళి బోనాల వేడుకలకు దాదాపు 2,500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో ఏటా పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని తొలిసారిగా ఏఐ ఆధారిత క్రౌడ్ మేనేజ్‌మెంట్, నిఘా వ్యవస్థను మహంకాళి ఆలయం వద్ద ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అత్యాధునిక ఏఐ వ్యవస్థ ద్వారా ఆలయ పరిసరాల్లోని సీసీటీవీ కెమెరాలతో ముఖాలను విశ్లేషించే 'ఫేషియల్ రికగ్నిషన్' సాంకేతికతను ఉపయోగిస్తున్నామన్నారు. దీనివల్ల పాత నేరస్థులు, గొలుసు దొంగలు, జేబుదొంగలను తక్షణమే గుర్తించి అప్రమత్తమయ్యే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. అలాగే ఆలయంలోకి వచ్చే, వెళ్లే భక్తుల సంఖ్యను క్యూ మేనేజ్‌మెంట్ ద్వారా కచ్చితంగా లెక్కిస్తామని పేర్కొన్నారు. ఆలయం లోపల వివిధ విభాగాలు, క్యూలైన్లలో భక్తుల రద్దీ సాంద్రతను 'థ్రెషోల్డ్ మ్యాపింగ్' ద్వారా నిరంతరం విశ్లేషిస్తూ, పరిమితికి మించి రద్దీ పెరిగితే ముందస్తు చర్యల ద్వారా తొక్కిసలాటలు జరగకుండా నివారిస్తామని స్పష్టం చేశారు. బోనాల ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ, తదితర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటున్నామని వివరించారు. భక్తులందరూ ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకోవాలని, జాతర విజయవంతంగా పూర్తయ్యేలా పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ డీసీపీ శ్రీమతి రక్షిత కృష్ణమూర్తి, ఐపీఎస్, ట్రాఫిక్–1 డీసీపీ శ్రీ అవినాశ్ కుమార్, ఐపీఎస్, అదనపు డీసీపీ నర్సయ్య, ఏసీపీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి పోలీస్‌స్టేషన్‌లో ఏఐ ఆధారిత 'క్రౌడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్'ను పరిశీలించిన సజ్జన్నార్ సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల బందోబస్తు చర్యల్లో భాగంగా మహంకాళి పోలీస్‌స్టేషన్‌లో తొలిసారిగా ఏర్పాటు చేసిన ఏఐ ఆధారిత 'క్రౌడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్'ను హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవస్థ పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీ (క్రైమ్స్) శ్రీనివాసులు, సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి, టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, సీసీఎస్ డీసీపీ చైతన్య కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఆగస్టు । సోమవారం । 3 । 2026


# ఊర పండుగ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీపీ






**నిజామాబాద్ జిల్లా,మన దునియా ప్రతినిధి:**

నగరంలో ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్న ఊర పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, శాంతిభద్రతలు సక్రమంగా కొనసాగేందుకు చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్వయంగా పరిశీలించారు. పండుగ జరిగే ప్రధాన ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలు, రద్దీ కూడళ్లు, ట్రాఫిక్ మళ్లింపు ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలను కమిషనర్ క్షేత్రస్థాయిలో సందర్శించి పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు వేశారు. భక్తుల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, సున్నిత ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ సూచించారు.అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే స్పందించేలా పోలీసు బృందాలు సిద్ధంగా ఉండాలని తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ను క్రమబద్ధీకరించి, అంబులెన్స్ లు, అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పండుగ ప్రాంతమంతా సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. పికెట్లు, మొబైల్ పెట్రోలింగ్ బృందాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో పనిచేసి భక్తులకు భద్రత కల్పించాలని సూచించారు. ఊరేగింపు సమయంలో ప్రజలు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ మళ్లింపులకు సహకరించాలని, పిల్లలను ఒంటరిగా వదిలిపెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. ఊర పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు నిజామాబాద్ పోలీస్ శాఖ అన్ని విధాలుగా విస్తృత బందోబస్తు చర్యలు చేపట్టిందని, ప్రజల సహకారంతో పండుగను విజయవంతంగా నిర్వహించగలమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఆర్బీ, సీసీఎస్ ఏసీపీలు ప్రకాష్ యాదవ్, గురు నాయుడు, శ్రీశైలం, ట్రాఫిక్ సీఐ ప్రసాద్, టౌన్ సీఐ శ్రీనివాసరాజ్, సౌత్ రూరల్ సీఐ సురేష్ కుమార్, ఎస్ హెచ్ రఘుపతి, ఎస్బీలు, స్పెషల్ పార్టీ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మేడ్చల్ ఏడుగుళ్ల దేవతల బోనాల పండుగ




**మేడ్చల్, ఆగస్టు 02, (మన దునియా) :**


సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ మేడ్చల్ డివిజన్ పరిధిలోని ఏడుగుళ్ల దేవతల బోనాల పండుగ ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో సమీపంలో జాతీయ రహదారి పక్కన గల ఏడుగుళ్ల అమ్మవార్ల బోనాల పండుగను ప్రతి యేటా సికిందరాబాద్ ఉజ్జయిని మహంకాళీ బోనాల పండుగ రోజే జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. నిర్వాహకులు ఏడుగుళ్ల దేవతామూర్తుల ఆలయాన్ని పలు రకాల రంగు రంగులతో పూలతో అలంకరించారు. పచ్చని తోరణాలతో చూడముచ్చటగా ముస్తాబు చేశారు. పలువురు ప్రముఖులు దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఏడుగుళ్ల దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు బోనం నైవేద్యంగా అమ్మవార్లకు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. మల్లారెడ్డి ఫలహార బండ్ల ఊరేగింపులో పాల్గొని యువతను ఉత్సాహ పరిచారు. పోతరాజుల విన్యాసాల్లో పాల్గొన్నారు. ఆయా కాలనీలకు చెందిన యువత పోటాపోటీగా బాజాభజంత్రీల మధ్య తొట్టెల, ఫలహార బండ్ల ఊరేగింపులు విశేషంగా ఆకట్టుకున్నాయి. మొత్తంమీద పట్టణ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో నాయకులు బాసురాది భాస్కర్ యాదవ్, అకిటి నవీన్ రెడ్డి, రాఘవేందర్, మల్లేశ్, చేరుకొమ్ము నర్సింగ్ గౌడ్, బాలరాజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# వైద్య ఖర్చులకు ఆదుకోండి అంటున్న చెన్నూరి వినోద్ కుమార్

**మన దునియా, వాజేడు, ఆగస్ట్ 2**

ములుగు జిల్లా వాజేడు మండలం చెంద్రుపట్ల గ్రామం నివాసి చెన్నూరు వినోద్ కుమార్ గత 20 రోజుల క్రితం నుండి అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు అతనికి మొదట జ్వరం రావడంతో హాస్పటల్ వెళ్లడంతో అక్కడ డాక్టర్ గారు అడ్మిట్ చేసుకొని వైద్యం చేయడం జరిగింది డాక్టర్ గారు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పటల్ కు వెళ్ళమని చెప్పారు అక్కడ డాక్టర్లు పరీక్ష చేసిన తర్వాత లివరు కిడ్నీ రెండు దెబ్బతిన్నాయని చెప్పడం జరిగింది కిడ్నీలు పూర్తిగా దెబ్బతిన్నాయని చెప్పడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు కీడ్నీ ట్రాన్స్లేషన్ చేయాలని చెప్పారు కిడ్నీ ట్రాన్స్లేషన్ చేయాలంటే 40 లక్షల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్లు అన్నారు నేను ముందు చూపించుకున్న హాస్పిటల్ లోనే 5 లక్షల వరకు ఖర్చు పెట్టుకున్నాను నాది పూర్తిగా పేద కుటుంబం రెక్కాడితేగానే డొక్కాడని పరిస్థితులు నాకు ఎవరైనా దాతలు ఆర్థిక సాయం చేయాలని చేతులెత్తి నమస్కరిస్తున్నాను ఇంతకుమించి నేను ఏమి చెప్పాలో ఏం అడగాలో అర్థంగాని స్థితిలో బెడ్ లోనే పడుకొని ఉన్నాను మీ వంతు నాకు ఆర్థిక సాయం చేసినట్లయితే నేను నా పిల్లలు మీ కుటుంబాలకు ఎప్పుడు రుణపడి ఉంటానని చేతులెత్తి నమస్కరిస్తున్నాను మా తల్లిగారి ఫోన్ పే నెంబర్ 8790296771 చెన్నూరు సమ్మక్క




# అరా కోరా సిగ్నల్స్తో ప్రజల డబ్బును దోచుకుంటున్న ఎయిర్టెల్ జియో కంపెనీలు

- పేరూరు ఎయిర్టెల్ టవర్ చంద్రుపట్ల లో ఉన్న జియో టవర్ సిగ్నల్స్ రావడం లేదు వారి పై చర్యలు తీసుకోవాలి

**మన దునియా, వాజేడు, ఆగస్టు 2**

ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు ఉన్న ఎయిర్టెల్ టవర్ చంద్రుపట్ల జియో టవర్ గ్రామాలలో చాలీచాలని సిగ్నల్స్ తో కస్టమర్స్ చాలా ఇబ్బంది పడుతున్నారు ఉద్యోగరీత్యా వాడుకునే ల్యాప్టాప్ లకు కంప్యూటర్లకు చాలీచాలని సిగ్నల్స్ రావడంతో ప్రత్యామ్నాయం ఏమీ లేక ఇబ్బంది పడుతున్నారు పేరుకు పెద్ద టవర్లు సిగ్నల్ చాలీచాలని సిగ్నల్స్ వస్తున్నాయి దీని యజమాన్యానికి నిమ్మకు నీరు పట్టినట్లుగా ఉన్నది కరెంటు పోతే ఎయిర్టెల్ సిగ్నల్ పోతుంది కరెంటు వస్తే గంట తర్వాత సిగ్నల్ వస్తుంది ఈ సాంకేతిక లోపాన్ని పట్టించుకోని యజమాన్యం ప్రజలను చాలా ఇబ్బందికి గురి చేస్తున్నారు చదువుకునే పిల్లలు ఆఫీసులో వర్కర్స్ మీసేవ సెంటర్లో సిగ్నల్ లేక తిప్పలు ఒకటి రెండు కాదు ప్రతి సమస్య నెట్వర్క్ మీద ఉండటం వలన ఈ రెండు టవర్లలో సిగ్నల్స్ చాలీచాలని సిగ్నల్స్ రావడం వలన బ్యాంకుకు వెళితే బ్యాంకర్ సిగ్నల్స్ లేవు అంటున్నారు ఏ ఆఫీస్ కి వెళ్లిన నెట్వర్క్ ప్రాబ్లమే చెప్తున్నారు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు



# ఊర పండగ ఉత్సవ ఊరేగింపు. అమ్మవార్ల ఉత్సవ ఊరేగింపు,

**మాజీ ఎమ్మెల్యే ఎండ లక్ష్మీనారాయణ,**

**నిజామాబాద్ జిల్లా, మన దునియా**

ఇందూరు నగరంలో జరిన ఊర పండుగ అమ్మవార్ల ఉత్సవ ఊరేగింపులో పాల్గొన్న సర్వ సమాజ్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ సీనియర్ నాయకులు ఎండల సుధాకర్ రాగి నారాయణ యాదవ్ పటేల్ ప్రసాద్ వడ్ల రవికుమార్ భారతి శ్రీనివాస్ అదే నరేందర్ విజయ్ కుమార్ మల్లేష్ గౌడ్ రాహుల్ ఊర పండుగ ఉత్సవంలలో పోతరాజుల విన్యాసాలతో కలిసి పాల్గొన్న సర్వ సమాజ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ బిజెపి నేతలు స్వామి యాదవ్ ఎండల సుధాకర్ లు. పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ ఈటెల

**శామీర్ పేట, ఆగస్టు 2మన దునియా**




బోనాల ఉత్సవంలో భాగంగా మహంకాళి అమ్మవారిని ఎంపీ ఈటెల రాజేందర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లో బోనాల ఉత్సవంలో భాగంగా మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బీ జే పీ నాయకులు, కట్ట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ ఈటెలను ఘనంగా సత్కరించారు.

## కోరుట్ల--మధాపూర్ రహదారిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి కీలక ముందడుగు

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**కోరుట్ల ఆగస్టు 02 మన దునియా:**



GOVERNMENT OF TELANGANA
REVENUE DEPARTMENT

No: B1/1005/2026.

Office of the Collector,
Jagtial. Dt:01:08:2026.

From
B. Satya Prasad, I.A.S.,
Collector & District Magistrate,
Jagtial District.

To
The Principal Secretary,
Transport, Roads & Buildings
Department, Dr. B.R. Ambedkar
Telangana State Secretariat,
Secretariat Road, Khairtabad,
Hyderabad, Telangana — 500004.

Sir/ Madam,

Sub: Jagtial District- Request for Sanction of the Work – Construction of HLB at Km 6/4-6 Korutla – Mahapur X Road in Jagtial District – Submission of Estimate – Request- Reg.

Ref: 1. The Executive Engineer (R&B), Jagtial Division Lr.No DB/R&B/EE/2026-27/ Dated:31.07.2026.
2. Oral Instructions of the Honourable MLA Dr Sanjay Kalvakuntla, Korutla Constituency, dated:31.07.2026.

***

I invite the kind attention to the references cited. The Executive Engineer R&B Jagtial Division has submitted that the existing way of the Vented causeway at km 6/4-6 is insufficient and the water overflowing during the rains causing the approaches and CC pavement over causeway scoured frequently interrupting the inconvenience to the traffic in every rain season.

Further submitted that as per ref 2nd cited the Honourable MLA Sri Kalvakuntla Sanjay Kumar Garu Korutla Constiuency has also represented for the construction of HLB at the above location as Korutla- Madhapur X road from 0/0 to 8/1 is important MDR in Jagtial District Road connecting NH- 63 road with Korutla- Raikal road and other important villages of Jagtial District and requested to sanction an amount of 1700.00 Lakhs as the estimate for Construction of HLB at Km 6/4-6 Korutla – Madhapur.

In this regard it is to kindly requested to sanction the required estimates for the construction of High-Level Bridge at Km 6/4-6 Korutla- Madhapur X road of Jagtial District to ensure safe and uninterrupted traffic movement.

Yours Faithfully,

Encl: As Above.

Collector & District Magistrate,
Jagtial.
01.08.26

Copy to the Executive Engineer (R &B), Jagtial Division for Information.

కోరుట్ల నియోజకవర్గ ప్రజలు వర్షాకాలంలో ఎదుర్కొంటున్న రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ కీలక చర్యలు చేపట్టారు. కోరుట్ల -- మధాపూర్ (కల్లూరు -- సర్వరాజ్‌పూర్) ఎక్స్ రోడ్డులో కిలోమీటర్ 6/4--6 వద్ద ఉన్న వెంటెడ్ కాజ్‌వేపై వరద నీరు ప్రవహించడం వల్ల ప్రతి వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ హై లెవల్ బ్రిడ్జి (హెచ్ ఎల్ బి) నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే ప్రభుత్వానికి పంపించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ రోడ్లు ఌ భవనాల శాఖ ప్రధాన కార్యదర్శికి అధికారికంగా లేఖ రాసి, సుమారు రూ. 17 కోట్ల అంచనా వ్యయంతో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలో ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తిని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఈ రహదారి జాతీయ రహదారి (ఎన్ హెచ్ -63)ను కోరుట్ల -- రాయికల్ (కల్లూరు -- సర్వరాజ్‌పూర్) రహదారితో అనుసంధానించే కీలక మార్గమని పేర్కొన్నారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ నిరంతరం కృషి చేస్తున్నారని, ఈ హై లెవల్ బ్రిడ్జికి త్వరలోనే పరిపాలనా అనుమతులు లభించి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సంప్రదాయ శోభతో ఆషాఢ గోరింటాకు వేడుకలు

**రాయికల్, ఆగస్టు 2 మన దునియా:**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో పద్మశాలి మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆషాఢ గోరింటాకు వేడుకలను సంప్రదాయబద్ధంగా, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పచ్చని గోరింటాకుతో చేతులు అలంకరించుకుని, సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని జానపద పాటలు, మంగళహారతులతో వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. ఆషాఢ మాసపు ఆచారాలను ప్రతిబింబిస్తూ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ, ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం తెలుగు మహిళల సంప్రదాయమని, ఇటువంటి వేడుకలు మహిళల మధ్య ఆత్మీయత, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మహిళా సేవా సంఘం అధ్యక్షురాలు భోగ అనూష, ఉపాధ్యక్షురాలు మచ్చ లలిత, కోశాధికారి సాంబారి పవిత్ర, కార్యవర్గ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్నేహితుల దినోత్సవం సందర్భంగా తోటి మిత్రుడి కుటుంబానికి రూ.75 వేల ఆర్థిక సహాయం

**రాయికల్, ఆగస్టు 2 మన దునియా:**

రాయికల్ ప్రగతి హైస్కూల్ 2002 ఎస్ఎస్‌సీ బ్యాచ్ మిత్రులు స్నేహితుల దినోత్సవం సందర్భంగా తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తోటి మిత్రుడు మొసరపు శ్రీనివాస్ కుటుంబానికి రూ. 75,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇటీవల నిర్వహించిన బ్యాచ్ మిత్రుల సమావేశంలో మొసరపు శ్రీనివాస్ అనారోగ్య కారణంగా తన కుమార్తె మొసరపు శ్రీనిధి (పదో తరగతిలో 569 మార్కులు సాధించిన విద్యార్థిని) విద్యను కొనసాగించలేని పరిస్థితిలో ఉన్నట్లు తెలిసింది. దీంతో బ్యాచ్ సభ్యులంతా సంయుక్తంగా స్పందించి రూ. 75 వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని నిర్ణయించారు. విదేశాల్లో ఉన్న మిత్రులతో పాటు స్థానికంగా ఉన్న స్నేహితులు కూడా ముందుకు వచ్చి కేవలం నాలుగు రోజుల్లోనే అవసరమైన నిధులను సమీకరించి శ్రీనివాస్ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బ్యాచ్ సభ్యులు మాట్లాడుతూ, విద్యార్థిని శ్రీనిధి ఉన్నత చదువులు పూర్తి చేసి భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుని తనలాగే అవసరంలో ఉన్న వారికి చేయూతనివ్వాలని ఆకాంక్షించా రు. మిత్రుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు.



# పలు గ్రామాలల్లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల ఏర్పాట్లు ప్రారంభం





**కథలాపూర్ ఆగస్టు 2 మన దునియా**

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని పలు గ్రామాలలో ఎంఆర్ పి ఏస్ అన్ని అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణంలు జరుగుతున్నయి నూతన గ్రామ కమిటీలను దూలుర్, బొమ్మేన, తాండ్రియాల్, గ్రామలలో ప్రకటించడం జరిగినది. వేములవాడ నియోజకవర్గం ఇంచార్జీ కసవత్తుల లక్ష్మి రాజం మాట్లాడుతూ అన్ని గ్రామాలలో కమిటీలు చేసి జెండా ఎగరావేయడంమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు మాదిగ పర్యవేక్షణలో జరుగుతున్న సమావేశ కమిటీలకు కథలాపూర్ మండల ఇంచార్జ్ మారంపెల్లి వినోద్ పాల్గొని మాట్లాడుతూ ఈదేశంలో దుర్మార్గమైన కుల వ్యవస్థ ఉండడం వలనే మనం అత్యంత పేదలుగా మిగిలిపోయామని, వేల సంవత్సరాల నుంచి అనుచివేతకు గురిచేసిన కుల వ్యవస్థను కూకటివేలతో కూల్చివేయాలని అన్నారు. దోపిడి వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం గౌతమ బుద్ధుడు నుండి సంత్ రవిదాసుల ఆశయాల సిద్ధికై వారి అడుగుజాడల్లో తమ జీవితాలను వెచ్చించిన పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్, కాన్షిరామ్ ల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు ముందుకు సాగాలని అన్నారు. మాదిగలే కాకుండా పేదరికంలో ఉన్న అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదలకు మనమే ఉద్యమించాలని, రాజకీయ చైతన్యాన్ని, స్పృహను విడువకుండా కలిసొచ్చే సామాజిక శక్తులను కలుపుకొని పీడత వర్గాల విముక్తి కోసం కొత్త మార్గంలో ముందుకు సాగాలని, బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని అందుకు గ్రామ స్తాయిలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి పోరాడాలని అన్నారు. ఈ సమావేశంలో దులూరు గ్రామ మాదిగ కుల సంఘ సభ్యులు మరియు బొమ్మెన గ్రామ మాదిగ సంఘ సభ్యులు తాండ్రియాల మాదిగ సంఘ సభ్యులు, భూమా గంగారాం, కలిగోట రాజం, నల్ల గంగాధర్, అర్జున్, బాలే నీలకంతం, సంజీవ్, ప్రశాంత్, వంశీ, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్న ఆలయ మాస్టర్ ప్లాన్ కు ముందడుగు

**భవిష్యత్ అవసరాల కోసం పక్కా ప్రణాళిక**

**దేవాదాయ శాఖ ఆదేశాలు జారీ**


**మొదటి విడత సర్వే పూర్తి**

**సిద్ధిపేట/కొమురవెల్లి, ఆగస్ట్ 02 మన దునియా :**

రాబోయే 30 సంవత్సరాల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సిద్దిపేట జిల్లాలోని ప్రసిద్ధ కొమురవెల్లి మల్లికార్జున స్వామి క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ ప్రక్రియ వేగవంతమైంది. ఇటీవల రాష్ట్రంలోని ముఖ్య ఆలయాలకు మాస్టర్ ప్లాన్ కోసం దేవాదాయ ధర్మాధాయ శాఖ ఒక కార్యాచరణ ప్రణాళికను విడుదల చేసింది. దీనిలో కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయం లేకపోవడంతో స్థానికులు, భక్తులు ప్రభుత్వానికి విన్నపాలు చేయడంతో మాస్టర్ ప్లాన్ తయారీకి అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో వారం రోజుల పాటు ఆలయ పరిసరాల్లో ప్రత్యేక సర్వేను నిర్వహించారు. మరో రెండు విడతల్లో ఈ సర్వేను పూర్తి చేసి సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందించనున్నారు. ఏడాదికి సుమారు రూ. 25 కోట్ల ఆదాయం కలిగిన ఈ ఆలయానికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలని భక్తులు, స్థానికులు ఎంతో కాలంగా చేస్తున్న విజ్ఞప్తులకు ఎట్టకేలకు మోక్షం లభించింది.

**15 ఏండ్ల నుంచి పెండింగ్**

తెలంగాణలోని ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన కొమురవెల్లి అభివృద్ధి కోసం 15 ఏండ్ల కిందనే మాస్టర్ ప్లాన్ ప్రతిపాదించి నప్పటికీ, అది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు. ఏటా భక్తుల రద్దీ పెరుగుతున్నా తగిన వసతులు లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఆలయ రోడ్లను వెడల్పు చేయడం, భక్తుల కోసం ప్రత్యేక వసతి గృహాలు, సౌకర్యాలను కల్పించడం వంటి కీలక అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఆలయానికి సంబంధించిన 131 ఎకరాల స్థలంలో భక్తుల సౌకర్యార్థం కొత్త నిర్మాణాలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



**బైపాస్ రోడ్డు కోసం డిమాండ్**

ప్రతి ఏడాది 20 లక్షల మంది భక్తులు మల్లన్న దర్శనానికి వస్తే అందులో కేవలం మూడు నెలల జాతర సమయంలోనే దాదాపు పది లక్షలకు పైగా భక్తులు కొమురవెల్లికి వస్తుంటారు. శని, ఆది, సోమ వారాల్లో రద్దీ కారణంగా కిలో మీటర్ల దూరం వరకు వాహనాలు నిలచిపోతుంటాయి. ఈ సమయంలో ఒకటి రెండు కిలోమీటర్ల ప్రయాణానికే గంటల సమయం పడుతుంది. ఇక హైదరాబాద్ నుంచి వచ్చే భక్తులతో వారాంతాల్లో రాజీవ్ రహదారి కిటకిటలాడుతుంది. ఈ ట్రాఫిక్ ఇబ్బందులను పరిష్కరించడానికి రాజీవ్ రహదారి నుంచి రెండు ప్రవేశ ద్వారాలను కలుపుతూ కొమురవెల్లి చుట్టూ బైపాస్ రోడ్డును నిర్మించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది.

**మొదటి విడత సర్వే పూర్తి**

కొమురవెల్లి మల్లన్న ఆలయ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ కు సర్వే ప్రారంభమైంది. దేవాదాయ శాఖ అధికారుల ఆదేశాల ప్రకారం రాబోయే 30 ఏండ్ల వరకు భక్తులకు అవసరమైన పనుల కోసం సర్వే చేపడుతున్నాం. ఇప్పటి వరకు మొదటి విడత సర్వే కంప్లీట్ అయింది. త్వరలో మరోసారి సర్వే నిర్వహించి మాస్టర్ ప్లాన్ ను రూపొందించి ఉన్నతాధికారులకు పంపిస్తాం.

## బీఆర్ఎస్ నుండి టీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**శేరిలింగంపల్లి, ఆగష్టు 2మన దునియా :**

టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ అన్నారు. ఆదివారం చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో చందానగర్, మియాపూర్ డివిజన్లకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 30 మంది నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ ప్రసాద్ వారికి టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వాసిలి చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులందరూ సమిష్టిగా కృషి చేసి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కవితక్క ను సీఎం చేయడమే ధ్యేయంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం టీఆర్ఎస్ పార్టీకి అన్ని వర్గాల ప్రజల నుండి విశేష మద్దతు లభిస్తోందని, రాబోయే రోజుల్లో తెలంగాణలో ఏ ఎన్నికలు జరిగినా గెలిచేది టీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారిలో బిజిలి ప్రవీణ్, రాంభూపాల్ రెడ్డి, సూర్యప్రకాశరావు, నవీన్, శ్రీకాంత్, నాగేష్, రాజు, శ్రవణ్, బంటీలతో పాటు మరికొంత మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు విష్ణు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# చెట్లను నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్






**కొంపల్లి, ఆగస్ట్ 02 మన దునియా :**

ఈరోజు సిఎంసి కొంపల్లి సర్కిల్ పరిధి వీజీ హోమ్స్ లో "బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్, విజీ హోమ్స్ సంయుక్త" ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్లాంటేషన్" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిధిగా హాజరై చెట్లను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ద్వారానే మానవ మానుగడ సాధ్యం, చెట్లను నాటడం వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులై నేడు ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మరియు వీజీ హోమ్స్ వాసులకు నా అభినందనలు. పర్యావరణ హితం, పిల్లల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించాలి. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పచ్చదనం - పరిరక్షణలో భాగంగా ప్రత్యేక నిధులతో హరిత హారం కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహించి పర్యావరణ పరిరక్షణలో అత్యధిక చెట్లను నాటి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా తెలంగాణ రాష్ట్రం ఎన్నో అవార్డులను సాధించిందన్నారు. అనంతరం కాలనీలోని చిన్నారులు ఫ్రెండ్ షిప్ డే ను పురస్కరించుకొని ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యేకి ఫ్రెండ్ షిప్ డే బ్యాండ్ ను చేతికి కట్టగా, ఎమ్మెల్యే కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి, నాయకులు పూజారి లక్ష్మణ్ గౌడ్, భూ లక్ష్మణ్, వాసుదేవ రెడ్డి, కిట్టు, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ప్రతినిధులు, వీజీ హోమ్స్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ దుర్గమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ






**దుండిగల్, ఆగస్ట్ 02 మన దునియా :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ లోని శ్రీ దుర్గమ్మ తల్లి బోనాల పండుగ జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బోనాల ఉత్సవాల్లో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బోనాలు ప్రజల ఐక్యతను, ఆధ్యాత్మిక విలువలను ప్రతిబింబిస్తూ, ఎంతో భక్తిశ్రద్దలతో జరుపుకునే పండగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల దినోత్సవం వేళ విశ్వశాంతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రాయికల్, ఆగస్టు 2 మన దునియా**



స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి హైస్కూల్లో 2000--2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్లో సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆత్మీయంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. పాఠశాల వ్యవస్థాపకులు, ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ, 25 ఏళ్ల క్రితం తమ వద్ద విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు నేడు వివిధ రంగాల్లో స్థిరపడటం ఆనందదాయకమన్నారు. ఇన్నేళ్ల తర్వాత కూడా పాఠశాల, గురువులు, స్నేహితులతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గురువుల ఆశీస్సులు, పాఠశాలలో నేర్చుకున్న క్రమశిక్షణ, విలువలు జీవితాంతం విద్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, వేణుగోపాల్, శేఖర్, సురేష్, భూమేశ్వర్, రవీందర్ రావు, భూమయ్యతో పాటు పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంటనే రెండో పీఆర్సీ ప్రకటించాలి: పీఆర్టీయూటీఎస్

**రాయికల్, ఆగస్టు 2 మన దునియా**




రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రెండో వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ)ను 51 శాతం ఫిట్‌మెంట్‌తో వెంటనే ప్రకటించి అమలు చేయాలని పీఆర్టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 2023 అక్టోబర్ 2న రెండో పీఆర్సీని ఏర్పాటు చేసినప్పటికీ, ఇప్పటివరకు కమిషన్ నివేదికను కూడా బహిర్గతం చేయకుండా జాప్యం చేయడం విచారకరమన్నారు. వాస్తవానికి 2023 జూలై 1 నుంచే కొత్త వేతన సవరణ అమల్లోకి రావాల్సి ఉండగా, ఇప్పటికీ అమలు కాకపోవడం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లను తీవ్ర నిరాశకు గురిచేస్తోందని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే పీఆర్సీ అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అయితే ప్రభుత్వం ఏర్పడి చాలా కాలం గడిచినా ఆ హామీ నెరవేరలేదని విమర్శించారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయం కారణంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందన్నారు. అందువల్ల వేతన స్కేళ్లు, హెచ్ఆర్ఏ స్లాబ్‌లను పునరుద్ధరించి, ఇతర అలవెన్సులను పెంచడంతో పాటు బకాయిగా ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూటీఎస్ రాయికల్ మండల శాఖ అధ్యక్షుడు అంతడుపుల గంగరాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.

**జగిత్యాల ఆగస్టు 2 మన దునియా**





జగిత్యాల పట్టణంలోని 5వ వార్డు సాయిరాం కాలనీలో నిర్వహించిన బోనాల మహోత్సవాల్లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అడువాల జ్యోతి లక్ష్మణ్. కాలనీవాసులకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి సంప్రదాయ జానపద నృత్యంలో పాల్గొని ఉత్సవాల్లో ఉత్సాహాన్ని నింపారు. స్థానిక మహిళలు, భక్తులతో ఆప్యాయంగా మమేకమై వారి క్షేమాన్ని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వేముల శ్రీనివాస్, సాయిరాం నగర్ కమిటీ సభ్యులు కుమార్, వినోద్, గంగాధర్, ఇతర కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## జగిత్యాల పట్టణంలోని పలు పోచమ్మ ఆలయాలను దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.

**జగిత్యాల ఆగష్టు 2మన దునియా**





ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ జగిత్యాల పట్టణంలోని పలు అమ్మవారి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ముత్యాల పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, కార్యవర్గం అడువాల జ్యోతి లక్ష్మణ్ లను ఘనంగా సన్మానం చేసి ఆశీర్వాదాలు అందజేశారు. అనంతరం జమ్మి గద్దె సమీపంలోని మా లక్ష్మి టెంపుల్‌ను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి ఆలయ కమిటీ సభ్యులు, కార్యవర్గం కూడా అడువాల జ్యోతి లక్ష్మణ్ లను శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. తదుపరి దగ్గులమ్మ ఆలయం, మోతే శ్రీ తాతమ్మ ఆలయం, శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాలను కూడా సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, ఆషాఢ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు, మహిళలు, భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## మంచి స్నేహం గొప్ప వరం.. కట్ట నాగేంద్ర చారి, తాడూరు శ్రీమన్‌కు, ఘన సన్మానం..

**పెద్దపల్లిమన దునియా (ఆగస్టు 02)**



పెద్దపల్లి పట్టణంలోని, శివాలయం కమాన్ ఎదురుగా, మిత్ర బృందం ఆధ్వర్యంలో, ఘనంగా అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ శుభ సందర్భంగా, మంచి సీనియర్ స్నేహితులు, కట్ట నరేంద్ర చారి, తాడూరు శ్రీమన్ గారికి, ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి, ఆనందోత్సవం,, సంతోషంతో, ఒక్కరికొకరు శుభాకాంక్షలు, తెలియజేస్తూ ఆనందంతో మిత్రులు ఉప్పంగి పోయారు, అనంతరం మాట్లాడుతూ, బొడ్డుపల్లి శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్, కట్ట నరేంద్ర చారి, తాడూరి శ్రీమన్, మంచి స్నేహం, గొప్ప వరమని, స్నేహం లోపల, తార, తమ్మయాలు, లేకుండా ఉండడం, స్నేహితుల లోపల కష్టాల లోను, కుటుంబంలో ఇబ్బందులు, అనేక విషయాలలో, ఒకరికొకరు, చెప్పుకుంటూ, మానసిక ప్రశాంతత, పొందుతారు, మంచి స్నేహానికి, వయసుతో సంబంధం లేదని, ఒకరిపై ఒకరు నమ్మకం గౌరవం,, నేను ఉన్నాను అని భరోసా ఇవ్వడం, స్నేహితుల లోపల మానసిక ధైర్యం కలిగి ఉంటారు, ఈ కార్యక్రమంలో, భూత గడ్డ సంపత్, నూనె పరమేశ్వర్, భీమోజు సురేందర్, దేవరకొండ రాజు, బూతగడ్డ అజయ్, నక్క సంతోష్, ముక్కెర రాజేశం, గుడికందుల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి, కటుకూరి సుధాకర్ రెడ్డి, డీలర్ లక్ష్మణ్, చంద్రగిరి శ్రీనివాస్, పోతన పురుషోత్తం, చంద్రగిరి రవి, శరత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన అంబేద్కర్ వర్సిటీ బి.ఈడి ప్రవేశ పరీక్ష

**హైదరాబాద్, ఆగస్టు 02 మన దునియా**

డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026--27 విద్యా సంవత్సరానికి బి.ఎడ్. (ఒడిఏల్) ప్రోగ్రామ్‌లో ప్రవేశం కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రో. జి. దయాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షను తెలంగాణ వ్యాప్తంగా నిర్ణీత పరీక్షా కేంద్రాలలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ బి.ఎడ్. ప్రవేశ పరీక్షకు మొత్తం 4,017 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 3,335 మంది పరీక్షకు హాజరయ్యారు. ప్రవేశ పరీక్ష ఫలితాలు త్వరలోనే విడుదల చేయనున్నట్లు వెల్లడించారు.మరిన్ని వివరాల కోసం యూనివర్సిటీ పోర్టల్ www.braouonline.in లో పొందొచ్చన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న కొలన్ హన్మంత్ రెడ్డి





**దుండిగల్, ఆగస్ట్ 02 మన దునియా**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పరిధిలో శ్రీ శ్రీ శ్రీ దుర్గమ్మ బోనాల ఉత్సవాల కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి--సమృద్ధులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అమరం ముత్యం రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, మైసిగారి శ్రీనివాస్, సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుల ప్రేమ్ కుమార్ పటేల్, అకోడే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ గ్రేవ్ యార్డ్ గా కళావతి నగర్ వైకుంఠ ధామాన్ని తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్





**సూరారం, ఆగస్ట్ 02 మన దునియా:**



ఈరోజు 129 - సూరారం డివిజన్ కళావతి నగర్ లోని వైకుంఠధామం సుందరీకరణ పనుల్లో భాగంగా వైకుంఠధామంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చెట్లను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలోని చివరి మజిలీని గౌరవప్రదంగా నిర్వహించేందుకు అన్ని మౌలిక వసతులతో కూడిన మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా కళావతి నగర్ వైకుంఠధామాన్ని అభివృద్ధి పరుస్తున్నామని అన్నారు. వైకుంఠధామాల సుందరీకరణలో భాగంగా ఈ వైకుంఠధామంలో చెట్లను నాటడంతో పాటు సీసీ రోడ్డు నిర్మాణము, అధునాతన దహన వాటికల నిర్మాణముతో పాటు రానున్న రోజుల్లో మరిన్ని సదుపాయాలను కల్పించి వైకుంఠధామాన్ని మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కళావతి నగర్ వైకుంఠధామం అభివృద్ధి కమిటీ సభ్యులు ముద్దాపురం మధన్ గౌడ్, రజితా రత్నం, సీనియర్ నాయకులు సిద్దిక్, కోల శ్రీకాంత్ ముదిరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# శంభీపూర్ బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**దుండిగల్, ఆగస్ట్ 02 (మన దునియా :**





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ శంభీపూర్ లోని బోనాల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ బోనాల ఉత్సవాల్లో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బోనాలు ప్రజల ఐక్యతను, ఆధ్యాత్మిక విలువలను ప్రతిబింబిస్తూ, ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు, తాజా మాజీ కౌన్సిలర్లు, గడ్డపోతారం మునిసిపల్ కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# అభిషేక్ శర్మ వీర మాస్ కొట్టుడు.. 25 సిక్సర్లతో ఊచకోత.. 91 బంతుల్లో 233 రన్స్




**పంజాబ్ ఇంటర్-డిస్ట్రిక్ట్ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ డబుల్ సెంచరీ**

**కేవలం 91 బంతుల్లోనే 233 పరుగులు చేసిన యంగ్ ఓపెనర్**

**ఇన్నింగ్స్‌లో 25 సిక్సర్లు, 15 ఫోర్లు బాదిన వైనం**

**అంతర్జాతీయ క్రికెట్‌లో విఫలమవుతున్న నేపథ్యంలో ఈ ఇన్నింగ్స్**

**అభిషేక్ సునామీ ఇన్నింగ్స్ తో జట్టు స్కోరు 50 ఓవర్లలో 533/8**

టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ తనపై వస్తున్న విమర్శలకు బ్యాట్‌తో గట్టి సమాధానం ఇచ్చాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో గత కొంతకాలంగా పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్న అతను, దేశవాళీ వన్డే మ్యాచ్‌లో విధ్వంసకర డబుల్ సెంచరీతో చెలరేగాడు. పంజాబ్ ఇంటర్-డిస్ట్రిక్ట్ సీనియర్ టోర్నమెంట్‌లో అమృత్‌సర్ తరఫున ఆడిన అభిషేక్, కేవలం 91 బంతుల్లోనే 233 పరుగుల భారీ స్కోరు సాధించాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో ఏకంగా 25 సిక్సర్లు, 15 ఫోర్లు ఉండటం విశేషం. అభిషేక్ ధాటికి బౌలర్లు బెంబేలెత్తిపోయారు. మ్యాచ్ లో అతడికి బౌలింగ్ చేయాలంటేనే హడలిపోయే పరిస్థితి ఏర్పడింది.టార్న్ టరన్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో అభిషేక్ ఆరంభం నుంచే బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 256.04 స్ట్రైక్ రేట్‌తో పరుగుల వరద పారించాడు. అతని అద్భుత బ్యాటింగ్ కారణంగా అమృత్‌సర్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 533 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది. అభిషేక్ అసాధారణ ఇన్నింగ్స్‌కు సంబంధించిన స్కోర్‌కార్డు, బ్యాటింగ్ క్లిప్‌లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న వేళ..

ఇటీవలే ముగిసిన జింబాబ్వే పర్యటనలో అభిషేక్ శర్మ దారుణంగా విఫలమైన సంగతి తెలిసిందే. మూడు టీ20 మ్యాచ్‌లు ఆడి కేవలం 11 పరుగులు మాత్రమే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. ముఖ్యంగా, మూడుసార్లూ ఒకే బౌలర్ బ్లెస్సింగ్ ముజరబానీ బౌలింగ్‌లోనే ఔటయ్యాడు. ఈ సిరీస్‌లో అతని సగటు కేవలం 3.66 మాత్రమే.ఈ వైఫల్యం జింబాబ్వే సిరీస్‌కే పరిమితం కాలేదు. టీ20 ప్రపంచకప్‌కు ముందు దాదాపు 195 స్ట్రైక్ రేట్‌తో, 37 సగటుతో ఆడిన అభిషేక్.. ఆ తర్వాత గణనీయంగా పడిపోయాడు. అతని సగటు 19.4కి, స్ట్రైక్ రేట్ 165కి తగ్గింది. గత 10 అంతర్జాతీయ టీ20 ఇన్నింగ్స్‌లలో ఒక్క అర్ధసెంచరీ మాత్రమే నమోదు చేశాడు. దూకుడుగా ఆడాలో, నిలకడగా ఆడాలో తేల్చుకోలేక ఇబ్బంది పడుతున్నట్లు అతని బ్యాటింగ్‌లో స్పష్టంగా కనిపించింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో, ఫామ్ కోల్పోయి ఆత్మవిశ్వాసం దెబ్బతిన్న సమయంలో.. అభిషేక్ సాధించిన ఈ డబుల్ సెంచరీ అతనికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. తిరిగి తన పాత ఫామ్‌ను అందిపుచ్చుకోవడానికి, విమర్శకులకు దీటుగా బదులివ్వడానికి ఈ ఇన్నింగ్స్ దోహదపడుతుందని ఆశిస్తున్నారు.

# కెప్టెన్‌గా తిలక్ వర్మ.. దులీప్ ట్రోఫీకి సౌత్ జోన్ జట్టు ఇదే!

**దులీప్ ట్రోఫీకి సౌత్ జోన్ కెప్టెన్‌గా తిలక్ వర్మ ఎంపిక**

**ఆంధ్ర ఆటగాడు రికీ భుయ్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు**

**గత రంజీ సీజన్ టాప్ స్కోరర్ స్మరణ్, కరుణ్ నాయర్‌కు జట్టులో చోటు**

**గతేడాది ఫైనలిస్ట్ కావడంతో నేరుగా సెమీఫైనల్‌కు అర్హత**

**ఈ నెల 23 నుంచి బెంగళూరు వేదికగా ఈ టోర్నమెంట్ ప్రారంభం**

దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్ దులీప్ ట్రోఫీ కోసం సౌత్ జోన్ తమ జట్టును ప్రకటించింది. భారత టీ20 జట్టు వైస్ కెప్టెన్, హైదరాబాద్ యువ సంచలనం తిలక్ వర్మకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ఆంధ్ర జట్టుకు చెందిన సీనియర్ బ్యాటర్ రికీ భుయ్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఆగస్టు 23 నుంచి సెప్టెంబర్ 10 వరకు బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) వేదికగా ఈ టోర్నమెంట్ జరగనుంది.నేడు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శి సానా సతీశ్ బాబు నేతృత్వంలో సెలక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఆంధ్ర మాజీ రంజీ ఆటగాడు ఆర్వీ చంద్రమౌళి ప్రసాద్ ఈ సెలక్షన్ ప్యానెల్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఈ సమావేశంలో సౌత్ జోన్‌లోని ఏడు సభ్య సంఘాలైన ఆంధ్రా, తమిళనాడు, కర్ణాటక, హైదరాబాద్, గోవా, పాండిచ్చేరి, కేరళ ప్రతినిధులు పాల్గొన్నారు. జట్టుకు హెడ్ కోచ్‌గా ఆంధ్రకు చెందిన అనుభవజ్ఞుడైన లెవల్ 2 కోచ్ ఎంఎన్ విక్రమ్ వర్మను నియమించారు.15 మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో యువత, అనుభవం చక్కగా మేళవించారు. భారత జట్టుకు ఆడిన వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్‌కు చోటు దక్కింది. 2025/26 రంజీ ట్రోఫీ సీజన్‌లో 950 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచిన కర్ణాటక యువ ఆటగాడు ఆర్. స్మరణ్, హైదరాబాద్‌కు చెందిన కె. హిమతేజ వంటి ప్రతిభావంతులైన ఆటగాళ్లను ఎంపిక చేశారు. ఇటీవలే జింబాబ్వేపై 3-0తో టీ20 సిరీస్ గెలిచిన భారత జట్టులో తిలక్ వర్మ సభ్యుడిగా ఉన్నాడు.శ్రీలంక 'ఏ'తో సిరీస్ గెలిచిన భారత 'ఏ' జట్టులో సభ్యులుగా ఉన్న షేక్ రషీద్ (ఆంధ్ర), ఎన్. జగదీశన్ (తమిళనాడు) కూడా ఈ జట్టులో ఉన్నారు. వికెట్ కీపింగ్ బాధ్యతలను జగదీశన్ నిర్వర్తించనున్నాడు. గోవా బ్యాటర్ అభినవ్ తేజ్రానా కూడా జట్టులో స్థానం సంపాదించాడు.గత ఎడిషన్‌లో సౌత్ జోన్ ఫైనల్‌కు చేరి సెంట్రల్ జోన్ చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ కారణంగా ఈసారి నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. ఆగస్టు 30న బీసీసీఐ సీఓఈ గ్రౌండ్ 2లో జరిగే సెమీఫైనల్ మ్యాచ్‌లో క్వార్టర్‌ఫైనల్ 2 విజేతతో సౌత్ జోన్ తలపడుతుంది.బౌలింగ్ విభాగం కూడా పటిష్ఠంగా ఉంది. స్పిన్ బాధ్యతలను లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్, లెగ్ స్పిన్నర్ శ్రేయాస్ గోపాల్ పంచుకోనున్నారు. పేస్ విభాగంలో కె. సాయితేజ, త్రిపురాన విజయ్, విద్వత్ కావరప్ప, ఎం.డి. నిదీశ్ ఉన్నారు.

సౌత్ జోన్ జట్టు:

ఎన్. తిలక్ వర్మ (కెప్టెన్), రికీ భుయ్ (వైస్ కెప్టెన్), అభినవ్ తేజ్రానా, షేక్ రషీద్, కె.ఎం. హిమతేజ, ఆర్. స్మరణ్, ఎన్. జగదీశన్ (వికెట్ కీపర్), కరుణ్ నాయర్, తనయ్ త్యాగరాజన్, శ్రేయస్ గోపాల్, కె. సాయితేజ, టి. విజయ్, విద్వత్ కావరప్ప, హెచ్. అమన్ ఖాన్, ఎం.డి. నిదీశ్.




# టీమిండియాకు ఎదురుదెబ్బ.. శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు బుమ్రా కష్టమే!




భారత క్రికెట్ జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జట్టు ప్రధాన పేస్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా, శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు దూరమయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎడమ మోకాలిలో అసౌకర్యంతో బాధపడుతున్న అతనికి పూర్తిస్థాయిలో కోలుకోవడానికి మరింత సమయం అవసరమని బీసీసీఐ వైద్య బృందం భావిస్తోంది. దీంతో ఆగస్టు 15 నుంచి ప్రారంభం కానున్న ఈ కీలక సిరీస్‌కు బుమ్రా సేవలు కోల్పోవడం దాదాపు ఖాయమైంది.వివరాల్లోకి వెళ్తే, గత నెల ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో బుమ్రా గాయపడ్డాడు. జులై 19న కార్డిఫ్‌లో జరిగిన రెండో వన్డేలో ఫీల్డింగ్ చేస్తుండగా అతని ఎడమ మోకాలికి దెబ్బ తగలడంతో వాపు వచ్చింది. అప్పటి నుంచి అతను బౌలింగ్‌కు దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు)లో ఉన్న బుమ్రా, ఇంకా బౌలింగ్ ప్రాక్టీస్ ప్రారంభించలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. "ఇప్పుడే అతడిని ఆడిస్తే గాయం తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉంది. అందుకే, బుమ్రా పూర్తిగా కోలుకోవడానికే ప్రాధాన్యత ఇస్తున్నాం. ఈ నేపథ్యంలో శ్రీలంక పర్యటనకు అతను దూరంగా ఉండొచ్చు" అని ఓ అధికారి ఐఏఎన్ఎస్‌కు తెలిపారు.వాస్తవానికి, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టెస్టు జట్టుకు బుమ్రాను ఎంపిక చేసినప్పటికీ, ఫిట్‌నెస్ నిరూపించుకుంటేనే తుది జట్టులో ఉంటాడని సెలక్టర్లు స్పష్టం చేశారు. ఇప్పుడు అతను దూరం కానుండటంతో, అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ అతని స్థానంలో ప్రత్యామ్నాయ ఆటగాడిని ప్రకటించనుంది. జమ్మూ కశ్మీర్ సీమ్ బౌలింగ్ ఆల్ రౌండర్ అకిబ్ నబీ ఈ రేసులో ముందున్నాడు. ఇటీవల రంజీ ట్రోఫీలో 60 వికెట్లతో సత్తాచాటిన నబీ, ఇండియా-ఏ తరఫున శ్రీలంక పర్యటనలోనూ రాణించాడు.బుమ్రా గైర్హాజరీతో భారత పేస్ బౌలింగ్ విభాగంలో మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్ మాత్రమే మిగిలారు. భారత జట్టు ఆగస్టు 4న శ్రీలంకకు బయలుదేరి వెళ్లనుంది. అక్కడ ఆగస్టు 7 నుంచి 9 వరకు కొలంబోలో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతుంది. అనంతరం గాలే వేదికగా ఆగస్టు 15న తొలి టెస్టు, కొలంబోలో ఆగస్టు 23 నుంచి రెండో టెస్టు జరుగుతాయి.

# నా లక్ష్యం అది కాదు.. ఇప్పుడు కేవలం దాని కోసమే ఆడుతున్నా: భువనేశ్వర్ కుమార్

టీమిండియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ భువనేశ్వర్ కుమార్ తన కెరీర్, భవిష్యత్తు ప్రణాళికలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జాతీయ జట్టులోకి తిరిగి రావాలన్నదే ఇప్పుడు తన ప్రధాన లక్ష్యం కాదని, కేవలం ఆటపై ఉన్న ప్రేమతోనే క్రికెట్ కొనసాగిస్తున్నానని స్పష్టం చేశాడు. భారత జట్టుకు దూరమైన జీవితంతో తాను సంతృప్తిగా ఉన్నానని, ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆటను ఆస్వాదిస్తున్నానని తెలిపాడు.36 ఏళ్ల భువనేశ్వర్ చివరిసారిగా 2022లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పటివరకు 21 టెస్టులు, 121 వన్డేలు, 87 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తరఫున ఆడి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తాజాగా ఆర్‌సీబీ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. "దేశం తరఫున ఆడాలన్న నా కల ఇప్పటికే నెరవేరింది. ఇప్పుడు మళ్లీ నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. మళ్లీ అవకాశం వస్తే గొప్ప విషయమే. కానీ, దానికోసం ఒత్తిడికి గురికావడం లేదు. ప్రస్తుతం నేను ఆడుతున్నది కేవలం ఆటపై ఉన్న ఇష్టం, క్రమశిక్షణతోనే" అని వివరించాడు. ఐపీఎల్, దేశవాళీ క్రికెట్, యూపీ టీ20 లీగ్‌లలో ఆడుతూ ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటున్నట్లు తెలిపాడు.జట్టులో చోటు కోల్పోయినందుకు తనకెలాంటి పశ్చాత్తాపం లేదని, ఈ విషయంలో తన కుటుంబం అందించిన మద్దతు ఎంతో కీలకమని భువీ పేర్కొన్నాడు. "ఇంట్లో మేము క్రికెట్ గురించి అస్సలు మాట్లాడుకోము. జట్టులో నా స్థానం గురించి, నన్ను ఎందుకు ఎంపిక చేయలేదనే చర్చలు ఉండవు. క్రీడల్లో తరాల మార్పు సహజమని నేను అర్థం చేసుకున్నాను. ఈ పరిస్థితిని ఎదుర్కొన్న మొదటి ఆటగాడిని నేను కాదు, చివరివాడినీ కాను. అందుకే నేను ఉన్న స్థితిలో సంతోషంగా ఉన్నాను" అని అన్నాడు.భారత్‌లో ఫాస్ట్ బౌలింగ్ విప్లవానికి ఐపీఎల్‌తో పాటు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, మాజీ కోచ్ రవిశాస్త్రిలే కారణమని భువనేశ్వర్ ప్రశంసించాడు. "భారత పేస్ దళాన్ని నిర్మించాలనే స్పష్టమైన విజన్‌తో కోహ్లీ, శాస్త్రి పనిచేశారు. విదేశీ పర్యటనలకు ముందు స్వదేశంలో కూడా పేసర్లకు అనుకూలించే పిచ్‌లను తయారు చేయించి మమ్మల్ని సిద్ధం చేశారు. అలాంటి చిన్న నిర్ణయాలే పెద్ద మార్పులకు కారణమయ్యాయి" అని గుర్తుచేసుకున్నాడు. తన చిన్నతనంలో మీరట్‌లోని అకాడమీలో సీనియర్ అయిన ప్రవీణ్ కుమార్ బౌలింగ్‌ను చూసి ఎంతో నేర్చుకున్నానని, అతని బౌలింగ్ శైలి తనపై చాలా ప్రభావం చూపిందని భువనేశ్వర్ చెప్పుకొచ్చాడు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## దేవి శ్రీ హీరోగా 'ఎల్లమ్మ'.. కిర్రాక్ పుట్టించే ఫస్ట్ లుక్ వచ్చేసింది!




ప్రముఖ సంగీత దర్శకుడు, రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు అదిరిపోయే సర్‌ప్రైజ్ అందింది. ఆయన కథానాయకుడిగా వెండితెరకు పరిచయం అవుతున్న 'ఎల్లమ్మ' చిత్రం నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో దేవి శ్రీ ప్రసాద్ 'పర్షి' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు. ఈ లుక్ విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విడుదలైన పోస్టర్‌లో దేవి శ్రీ ప్రసాద్ రెట్రో రగ్డ్ లుక్‌లో, పల్లెటూరి యువకుడిగా ఎంతో సహజంగా కనిపిస్తున్నారు. ఆయన పాత్ర పేరు 'పర్షి' అని ప్రకటిస్తూ, "మీరు గుర్తుంచుకునే పేరు, మీరు ఎప్పటికీ మరచిపోలేని ప్రయాణం" అనే క్యాప్షన్‌ను జోడించారు. దీన్నిబట్టి ఈ సినిమా మట్టితో ముడిపడిన ఒక బలమైన కథతో రాబోతోందని అర్థమవుతోంది. 'బలగం' వంటి జాతీయ అవార్డు పొందిన చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన వేణు యెల్దండి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండటంతో అంచనాలు తారాస్థాయికి చేరాయి. టాలీవుడ్‌లో అగ్ర నిర్మాణ సంస్థగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు డీఎస్పీ కేవలం హీరో మాత్రమే కాదు, సంగీత దర్శకుడిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తుండటం విశేషం. ఒకవైపు నటన, మరోవైపు తనదైన సంగీతంతో ఆయన ఎలా మ్యాజిక్ చేస్తారోనని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది పక్కా విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే యాక్షన్ డ్రామా అని తెలుస్తోంది. 'ఎల్లమ్మ'పై పరిశ్రమలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారికంగా ప్రకటించనప్పటికీ, వేణు యెల్దండి సినిమాల్లోని పాత్రలకు ఉండే ప్రాధాన్యత దృష్ట్యా కథానాయిక పాత్ర కూడా బలంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

## ప్రాంతీయ ముద్రలు తగవు.. 'ఇడుపుకాయితం' వివాదంపై నరేశ్

**తెలంగాణ అంటే తాగడం, ఆంధ్రా అంటే తిండి అనడం తప్పన్న నరేశ్**


**ప్రతి ప్రాంతానికి దాని సంస్కృతి, గొప్పతనం ఉంటాయని వెల్లడి**

**'ఇడుపుకాయితం' టైటిల్ వివాదం తనను బాధించిందన్న నటుడు**

**మాండలికాలు వేరైనా మాట్లాడేది తెలుగు భాషేనని స్పష్టీకరణ**

**సోషల్ మీడియాలోని పోస్టులను పట్టించుకోవద్దని సూచన**

'ఇడుపుకాయితం' సినిమా శీర్షికపై ఇటీవల తలెత్తిన వివాదం నేపథ్యంలో, ప్రాంతీయత ఆధారంగా ముద్రలు వేయడాన్ని ప్రముఖ నటుడు నరేశ్ తప్పుపట్టారు. తెలంగాణ అంటే కేవలం మద్యం, ఆంధ్ర అంటే కేవలం ఆహారం అన్నట్లుగా చిత్రీకరించడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ప్రతి ప్రాంతానికి ప్రత్యేకమైన ఆచారాలు, సంస్కృతి ఉంటాయని, ఏ ప్రాంత సంప్రదాయం ఆ ప్రాంతానికి గొప్పదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నరేశ్ మాట్లాడుతూ.. "మాండలికాలు వేర్వేరుగా ఉండవచ్చు కానీ, మనమంతా మాట్లాడేది తెలుగు భాషే. మనం నిర్మించేవి తెలుగు సినిమాలే" అని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే అసంబద్ధ పోస్టులను, విమర్శలను పట్టించుకోవద్దని ప్రజలకు సూచించారు. గతంలో తెలంగాణలో తనకు ఎదురైన ఒక అనుభవాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఒక అంత్యక్రియల కార్యక్రమంలో కొందరు మద్యం తాగడం చూసి తొలుత తాను ఆశ్చర్యపోయానని, అయితే మృతుడితో ఉన్న అనుబంధాన్ని (అతడు శత్రువైనా, మిత్రుడైనా) మనసు విప్పి మాట్లాడటం తనను ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు. 'ఇడుపుకాయితం' అనే పేరు అర్థం కావడం లేదని, సబ్‌టైటిల్స్ కావాలంటూ కొందరు సామాజిక మాధ్యమాల్లో ఎగతాళి చేయడం, దీనిపై తెలంగాణ కవులు, కళాకారులు తీవ్రంగా స్పందించడం వంటి పరిణామాలు తనను ఎంతగానో బాధించాయని నరేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.



## త్వరలో పెళ్లి పీటలెక్కనున్న పూజా హెగ్డే?.. పెద్దలు కుదిర్చిన సంబంధమంటూ ప్రచారం!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్, బుట్టబొమ్మ పూజా హెగ్డే మరోసారి వార్తల్లో నిలిచారు. అయితే ఈసారి కొత్త సినిమా లేదా గ్లామరస్ ఫోటోషూట్ వల్ల కాదు, తన పెళ్లి వార్తలతో ఆమె సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. త్వరలోనే పూజా హెగ్డే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారంటూ సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. ఆమె కెరీర్ పరంగా కాస్త నెమ్మదించిన ఈ తరుణంలో ఈ వార్తలు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. తాజా సమాచారం ప్రకారం, ఇది ప్రేమ వివాహం కాదని, కుటుంబ సభ్యులు చూసిన సంబంధానికే పూజా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని తెలుస్తోంది. అయితే ఆమె చేసుకోబోయే వరుడు సినీ పరిశ్రమకు చెందిన వారా లేక వ్యాపారవేత్తా అనే దానిపై ఎలాంటి స్పష్టత లేదు. ఈ వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నప్పటికీ, పూజా హెగ్డే గానీ, ఆమె ప్రతినిధులు గానీ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. దీంతో ఈ ప్రచారంలో నిజమెంత ఉందనేది తేలాల్సి ఉంది. అభిమానులు మాత్రం అధికారిక ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారు. ఒకప్పుడు టాలీవుడ్‌ను ఏలిన పూజా హెగ్డే కెరీర్‌ను పరిశీలిస్తే, 2014లో 'ఒక లైలా కోసం' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత 'ముకుంద'లో నటించినా, ఆమెకు అసలైన బ్రేక్ ఇచ్చింది మాత్రం అల్లు అర్జున్‌తో చేసిన 'డీజే: దువ్వాడ జగన్నాథం'. ఈ సినిమా తర్వాత ఆమె వెనుదిరిగి చూసుకోలేదు. ఎన్టీఆర్‌తో 'అరవింద సమేత వీర రాఘవ', మహేష్ బాబుతో 'మహర్షి', అల్లు అర్జున్‌తో 'అలా వైకుంఠపురములో' వంటి బ్లాక్‌బస్టర్ హిట్‌లతో అగ్ర కథానాయికగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. అగ్రస్థానంలో దూసుకెళ్తున్న సమయంలో ఆమెకు వరుస పరాజయాలు ఎదురయ్యాయి. ప్రభాస్‌తో చేసిన పాన్ ఇండియా చిత్రం 'రాధే శ్యామ్' భారీ అంచనాలతో విడుదలై నిరాశపరిచింది. ఆ తర్వాత 'ఆచార్య', తమిళంలో 'బీస్ట్', హిందీలో నటించిన చిత్రాలు కూడా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయాయి. దీంతో ఆమె కెరీర్ కొంత నెమ్మదించింది. అయితే, ప్రస్తుతం పూజా హెగ్డే కొత్త ప్రాజెక్ట్‌లతో మళ్లీ బిజీ అవుతున్నారు. మలయాళ స్టార్ దుల్కర్ సల్మాన్‌తో కలిసి 'శ్రీశ్రీ' చిత్రంలో, రాఘవ లారెన్స్ హీరోగా తెరకెక్కుతున్న 'కాంచన 4'లోనూ ఆమె కథానాయికగా ఎంపికయ్యారు. వీటితో పాటు అల్లు అర్జున్ సరసన మరోసారి నటించే అవకాశం ఉన్నట్లు కూడా ఫిల్మ్ నగర్‌లో టాక్ వినిపిస్తోంది.





## జీరో సైజ్ ఉంటేనే హీరోయిన్లా?.. నటి అంజలి ఆనంద్

"రాకీ ఔర్ రాణి కీ ప్రేమ్ కహానీ" చిత్రంతో గుర్తింపు పొందిన నటి అంజలి ఆనంద్.. బాలీవుడ్‌లో నటీమణులు ఎదుర్కొంటున్న బాడీ షేమింగ్, ఆన్‌లైన్ ట్రోలింగ్‌పై గళమెత్తారు. ప్రస్తుతం ధమాల్ 4 సినిమాలో నటించిన ఆమె చిత్ర పరిశ్రమలో అందానికి ఉన్న సంకుచిత నిర్వచనాలను సూటిగా నిలదీశారు. "బాలీవుడ్‌లో గ్లామర్ అంటే కేవలం 'జీరో సైజ్' శరీరాకృతి మాత్రమేనా? ఒక నటి ప్రతిభను కాకుండా, ఆమె రూపాన్ని బట్టి భవిష్యత్తును ఎందుకు అంచనా వేస్తున్నారు?" అని అంజలి ప్రశ్నించారు. తన నటన, కష్టం కంటే తన బరువు గురించే సమాజం ఎక్కువగా చర్చించడం బాధాకరమని, అయితే అటువంటి విమర్శలకు కుంగిపోకుండా తన ప్రతిభతోనే సమాధానం చెబుతానని ఆమె స్పష్టం చేశారు. తన పోరాటం కేవలం తన కోసమే కాదని, ఇటువంటి వివక్షను ఎదుర్కొంటున్న ప్రతి అమ్మాయి కోసమని ఆమె పేర్కొన్నారు. సంప్రదాయ కథానాయికల రూపానికి భిన్నంగా ఉండే నటీమణులకు బాలీవుడ్‌లో ఇప్పటికీ ఆశించిన స్థాయిలో పాత్రలు లభించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నటీమణుల బాహ్య రూపాన్ని కాకుండా, వారి నైపుణ్యాలను, భావోద్వేగాలను వాడుకునేలా రచయితలు, దర్శకులు పాత్రలను సృష్టించాలని ఆమె కోరారు. 'ధమాల్ 4'లో తన పాత్ర, తాను వ్యక్తిగతంగా వ్యతిరేకించే అంశానికి సంబంధించి ఉండటంతో, దానిని అంగీకరించే ముందు కొంత మానసిక సంఘర్షణకు లోనైనట్లు ఆమె వెల్లడించారు. 'ధమాల్ 4' ట్రైలర్ విడుదలైన తర్వాత ఎదురైన ట్రోలింగ్‌ను తాము ముందే ఊహించామని, దానికి మానసికంగా సిద్ధమయ్యామని అంజలి తెలిపారు. ట్రోల్స్‌ను పట్టించుకోకపోవడమే సరైన సమాధానమని, విమర్శలను ఎదుర్కోవడానికి తనకు ఎవరి ఓదార్పు అవసరం లేదని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బరువు, రంగు, దుస్తుల ఆధారంగా మనుషులను అంచనా వేయడం అనేది సమాజంలో వేళ్లూనుకున్న ఒక రుగ్మత అని, ఒక కళాకారిణిగా తన వృత్తి ద్వారా ఈ ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావడానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటానని ఆమె స్పష్టం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com